క్లుప్తంగా

రంగారెడ్డికి సన్మానం



మహాపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రంగారెడ్డి తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్: మండల పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్, కవాడిపల్లి, ఇనాంగూడ గ్రామాల్లో బుధవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహాపూడి కార్యక్రమాల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో రంగారెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి . మధుసూదన్‌రెడ్డి, ఎంపీపీ బుర్ర రేఖ, జెడ్పీటీసీ దాసుగౌడ్, వైస్ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు యశోద, సుజాత, చెరుకు కిరణ్‌కుమార్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కొత్తపల్లి జైపాల్ రెడ్డిలతోపాటు గురుస్వాములు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

9న మండల సర్వసభ్య సమావేశం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 9న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ అనిత విజయ్ ఓ ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు హాజరు కావాలని కోరారు.

ఆలయాభివృద్ధికి కృషి

తలకొండపల్లి: ఆలయాల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. మండల పరిధిలోని కొల్కిరాల తండాలో తుల్జా భవాని ఆలయ నిర్మిస్తున్నారు. బుధవారం ఆలయ నిర్మాణానికి స్టీల్, సిమెంట్, మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో రవి, హరికిషన్, గోపాల్, శ్రీను, శంకర్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మల్‌రెడ్డి రంగారెడ్డికి విజ్ఞప్తి



క్వారీ నిర్మించే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న రవీందర్ తదితరులు

యాచారం: మొండిగౌరెల్లి గ్రామంలోని సర్వే నంబరు 19లో ఓ వ్యాపారి గ్రామస్తులను భయపెట్టి స్టోన్ క్రషర్, క్వారీ పెట్టాలని ప్రయత్నిస్తున్నాడని బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ తెలిపారు. ఎమ్మెల్యే రంగారెడ్డి తక్షణమే మైనింగ్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి స్టోన్ క్రషర్, క్వారీ పెట్టకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. నిర్మాణాలను అడ్డుకున్న గ్రామస్తులపై వ్యాపారి కేసులు పెట్టారని తెలిపారు. క్వారీ నిర్మాణానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామని రవీందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మరిపల్లి సోమశేఖర్, చెన్నారెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న దశరథ్‌నాయక్, వెంకటేశ్‌గుప్తా

కడ్తాల్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా ఆకాంక్షించారు. బుధవారం కడ్తాల్ మండలం చరికొండ పంచాయతీ పరిధిలోని బోయిన్‌గుట్టతండాలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు జాతీయ స్థాయిల్లో రాణించాలన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించాలని ఆకాంక్షించారు. గెలుపుఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు.

బస్సు సర్వీసును పునరుద్ధరించాలని వినతి

'ప్రజాపాలన'లో తహసీల్దార్‌కు అభ్యర్థన

కందుకూరు: ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరుతూ మండల పరిధిలోని సాయిరెడ్డిగూడ వాసులు బుధవారం గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో తహసీల్దార్ గోపాల్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. కరోనా సమయంలో తమ గ్రామానికి మహాత్మాగాంధీ బస్ డిపో నుంచి ముచ్చర్ల మీదుగా బస్సు సర్వీసు కొనసాగేదన్నారు. ప్రస్తుతం ఆ సర్వీసు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులు చొరవచూపి బస్సు సర్వీసు కల్పించాలని కోరారు.


ఆ రోడ్లంటే దడ

తరచూ ప్రమాదాలు

- ఏపుగా పెరిగిన చెట్లు
- మలుపుల్లో కానరాని హెచ్చరిక బోర్డులు
- ప్రమాదాల నివారణకు చర్యలేవి?



ఆస్మత్‌పూర్‌లో మలుపులో చెట్ల మధ్య కనిపించని సూచిక బోర్డు



ఆరుట్ల సమీపంలో మొక్కలు పెరగడంతో కనిపించని సూచిక బోర్డు

మంచాల: ఆ రోడ్లపై ప్రయాణించాలంటనే వాహనదారులు హడలిపోతున్నారు. ఈ మార్గంలో తరచూ ప్రమాదాలు జరుతుండడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడు బ్రేకర్లు లేక పోవడంతో ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయని వాహన చోదకులు వాపోతున్నారు. ఏళ్ల గడిచిన ప్రమాద హెచ్చరిక బోర్డులు కనిపించకుండా పెరిగిన చెట్లను తొలగించడం లేదు. మంచాల మండలంలో ఆరేళ్ల క్రితం మంచాల నుంచి రంగాపూర్, గున్‌గల్ నుంచి లోయపల్లి వరకు రోడ్డును నిర్మించారు. రహదారి నిర్మాణంతో పాటు మలుపుల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే నాలుగేళ్లుగా సైన్ బోర్డుల వద్ద చెట్లు పెరిగి బోర్డులు కనిపించడం లేదు. హెచ్చరిక బోర్డులు కనిపించక పోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. కొత్తగా ఈ రోడ్ల మీద ప్రయాణం చేసే వాహనదారులు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్లకు ఇరువైపుల ఉన్న చెట్లును తొలగించి సైన్ బోర్డులు కనిపించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

చెట్లను తొలగిస్తాం

రోడ్లపై గతంలో ఏర్పాటు చేసిన సైన్ బోర్డులు, ప్రమాద హెచ్చరిక బోర్డులు కనిపించే విధంగా చెట్లను తొలగిస్తాం. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం.

– వేణుగోపాల్‌రెడ్డి, ఏఈఈ, ఆర్‌అండ్‌బీ శాఖ

ప్రమాదకరంగా ఉంది



హెచ్చరిక బోర్డులు కనిపించకపోవడంతో మలుపుల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల నివారణకు అనేక చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్నారు. ఆచరణలో అమలు చేయడం లేదు. కొత్తగా ఈ రోడ్లపై ప్రయాణించే వారికి ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు చెట్లను తొలగించి సైన్ బోర్డులు కనిపించేలా చర్యలు తీసుకోవాలి.

– నేనావత్ శ్రీనివాస్, దాద్‌పల్లి

ఇంటింటికీ 'అయోధ్య' అక్షింతలు



తుర్కయంజాల్: అక్షింతల వితరణలో పాల్గొన్న కౌన్సిలర్ మాధవి తదితరులు



కడ్తాల్: ఊరేగింపులో పాల్గొన్న భక్తులు, నాయకులు

కడ్తాల్: అయోధ్య రామమందిరం నుంచి తెచ్చిన శ్రీరాముడి అక్షింతలకు బుధవారం కడ్తాల్‌లో ఊరేగించారు. అంతకు ముందుకు స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనవరి 22న అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ అక్షింతలు తీసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, శ్రీరామ భక్తులు, హనుమాన్ భక్తులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరామ అక్షింతల వితరణ

తుర్కయంజాల్: అయోధ్య శ్రీరామ అక్షింతల వితరణ కార్యక్రమం పురపాలక సంఘం పరిధిలోని అన్ని వార్డుల్లోను కొనసాగుతుంది. భక్తులు స్వచ్ఛందంగా పాల్గొని అక్షింతలను పంపిణీ చేశారు. మన్నెగూడలోని తిరుమల కాలనీ, సంపద హోమ్స్, మల్లికార్జున కాలనీలో కౌన్సిలర్ మర్రి మాధవి మహేందర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు సామ అల్వాల్ రెడ్డి, నాయకులు కామాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సబితారెడ్డిని కలిసిన బీఆర్‌ఎస్ నేతలు



సబితారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రమేశ్‌గౌడ్, బాషా

యాచారం: మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డిని బుధవారం యాచారం మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్ఛ బాషా కలిశారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సబితారెడ్డి సూచించినట్లు పాశ్ఛ బాషా తెలిపారు.

అర్హులు దరఖాస్తు చేసుకోండి



దరఖాస్తులు స్వీకరిస్తున్న సర్పంచ్ శ్రీనునాయక్

ఎంపీడీఓ ఫారూక్‌హుస్సేన్

ఆమనగల్లు: సంక్షేమ పథకాల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఆమనగల్లు ఎంపీడీఓ ఫారూక్‌హుస్సేన్ కోరారు. ఆమనగల్లు మండలంలో ప్రజాపాలన గ్రామసభలు కొనసాగుతున్నాయి. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని రాంనుంతల, కోనాపూర్ గ్రామాలలో సర్పంచ్‌లు సోన శ్రీనునాయక్, కడారి మల్లమ్మల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామసభలలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. గ్రామసభల్లో రాంనుంతల నుంచి 174, కోనాపూర్ నుంచి 300 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సరిత పంతునాయక్, విద్యుత్ ఏడీఈ శ్రీనివాస్, ఏఈ సీతారాం, పీఆర్‌ఏఈ కృష్ణయ్య, ఎంపీఓ శ్రీలత, నాయకులు శ్రీను నాయక్, పంతునాయక్, యాదయ్య, కృష్ణ, కమ్లి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన'ను సద్వినియోగం చేసుకోండి

కడ్తాల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రామకృష్ణ కోరారు. బుధవారం మండల పరిధిలోని గోవిందాయిపల్లి గ్రామ పంచాయితీలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజాపాలన ద్వారా మహాలక్ష్మి పథకం, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్, ఉప సర్పంచ్ ఎల్లాగౌడ్ తదితరులు ఉన్నారు.

ప్రతి దరఖాస్తు స్వీకరిస్తాం

తలకొండపల్లి: ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీకాంత్ సూచించారు. ప్రతి ఒక్కరి దరఖాస్తు స్వీకరిస్తామన్నారు. మండలంలో ఇప్పటివరకు10,262 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండల పరిధిలోని గౌరిపల్లి బల్సులపల్లి తండా, పాతకోట తండా, పడమటి తండా, కోరింతకుంట తండా, వీరన్నపల్లి గ్రామాల్లో బుధవారం ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రంగారెడ్డి, ఎంపీఓ రఘు, ఏఓ రాజు, అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం

ఎమ్మెల్యే నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల: కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని, ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మాడ్గుల మండల పరిధిలోని సుద్దపల్లి గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అలాగే మాడ్గుల మండల కేంద్రంలో రైతువేదిక భవనంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. అర్హులందరూ ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు కిషన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాం రెడ్డి, ఎంపీటీసీ పాండు గౌడ్ సర్పంచ్‌లు యాచారం వెంకటేశ్వర్లు గౌడ్, రవీందర్‌రెడ్డి ,రమేశ్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు, తహసీల్దార్ నిరంజన్, ఎంపీడీఓ రాఘువులు, నాయకులు పాల్గొన్నారు.

పేదల కోసమే 'ప్రజాపాలన'

ఎంపీపీ నర్మద



ప్రజాపాలనలో పాల్గొన్న నర్మద, అధికారులు

మంచాల: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమం పేదల కోసమేనని మంచాల ఎంపీపీ నర్మద అన్నారు. బుధవారం మంచాల మండలంలోని బోడకొండ, ఎల్లమ్మ తండా, దాద్‌పల్లి, చీదేడ్, తాళ్లపల్లి గూడ, లింగంపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ తేజ్ సింగ్, ఎస్‌ఐ రవినాయక్, ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం



క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న నాయకులు

కడ్తాల్: క్రీడలతో మానసిక వికాసం పొందవచ్చని యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వివేకానంద యువజన సంఘం, యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని క్రీడపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్ పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, ఉప సర్పంచ్ రామకృష్ణ, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, నాయకులు భాస్కర్ రెడ్డి, చందోజీ, మాధవులు తదితరులు ఉన్నారు.

విజ్ఞాన వెలుగు సావిత్రిబాయి



తలకొండపల్లి: వెల్జాల్‌లో మహిళా ఉపాధ్యాయురాలికి సన్మానం



ఆమనగల్లు: కోనాపూర్‌లో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బొడ్డుపల్లి సంజీవ

ఆమనగల్లు: మహిళా ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా కులమతాలకు అతీతంగా సమాజానికి ఎనలేని సేవలు అందించిన సావిత్రిబాయి పూలే జీవితం స్ఫూర్తిదాయకమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి సంజీవ అన్నారు. ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి సంజీవ, ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె మహిళాలోకానికి ఆదర్శమని, ఆమె సేవలు మరువలేనివని సంజీవ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కడారి మల్లమ్మ, ఉపసర్పంచ్ శ్రీను, స్థానిక నాయకులు కడారి యాదయ్య, లక్ష్మయ్య, కుమార్, శ్రీశైలం, శేఖర్, మల్లేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి ఆశయ సాధనకు కృషి చేయాలి

కడ్తాల్: సామాజిక వేత్త, సంఘ సంస్కర్త, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మినర్సింహారెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు నర్సింహ, భాస్కర్‌రెడ్డి, చందోజీ, జహంగీర్‌అలీ, అశోక్, గణేశ్, రాజేశ్, రాంచంద్రయ్య, నరేశ్‌నాయక్, హెచ్‌ఎం అరుణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో

మండల కేంద్రంలోని అన్మాస్‌పల్లి కూడలిలో యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా, వైస్ ఎంపీపీ ఆనంద్ హాజరై, సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, కళాశాల ప్రిన్సిపాల్ రఘుపతిరెడ్డి, ప్రేమ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి అడుగుజాడల్లో..

తలకొండపల్లి: మండల పరిధి ఖానాపూర్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 193వ జయంతిని ఘనంగా జరిపారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె అడుగు జాడల్లో నడుస్తూ సావిత్రిబాయి ఆశయాలను కొనసాగిద్దామని ప్రతినబూనారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, జీఎంపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సీపీఎం నేత వెంకటయ్య, బీఎస్పీ మండల కన్వీనర్ గన్నారం బాలు పాల్గొన్నారు.

వెల్జాల్‌లో..

మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బీఆర్‌ఎస్ సీనియర్ నేత శ్రీనివాస్‌యాదవ్ నేతృత్వంలో సావితిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రహ్మాన్, హెచ్‌ఎం రజాక్, శేఖర్, లీల, పరమేశ్, శ్రీశైలంపాల్గొన్నారు.

ఆశయాలను కొనసాగిద్దాం

మాడ్గుల: మాడ్గుల మండల పరిధిలోని ఇర్విన్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి ఆశయాలను కొనసాగిద్దామని ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్వతాలు, ఉపాధ్యాయులు సుధారాణి, వెంకటయ్య, భిక్షపతి, నందన, అర్చన, కరుణాకర్ రెడ్డి, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

తుర్కయంజాల్, కమ్మగూడలో..

తుర్కయంజాల్: సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను పురపాలక సంఘం పరిధిలోని తుర్కయంజాల్, కమ్మగూడలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కమ్మగూడ సుభాష్‌నగర్‌లోని ప్రాథమికోన్నత పాఠశాలలో కౌన్సిలర్‌లు కొత్తకుర్మ మంగమ్మ శివ కుమార్, నారని కవిత శేఖర్ గౌడ్ హాజరై మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భూపతి దాసు, శంకర్, రిటైర్డ్ హెడ్ మాస్టర్ రుద్ర సాంబయ్య, బీసీ సంఘం నాయకులు వడ్డేగోని అజయ్ గౌడ్, మునగపాటి పరమేశ్ పాల్గొన్నారు.



మాడ్గుల: సావిత్రిబాయి చిత్రపటానికి ఘన నివాళి



కడ్తాల్: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



తుర్కయంజాల్: సావిత్రి బాయి జయంతిలో పాల్గొన్న కౌన్సిలర్‌లు, నాయకులు



అబ్దుల్లాపూర్‌మెట్: సావిత్రిబాయి జయంతి వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ సుధాకర్‌రెడ్డి